# బ్రహ్మాండ మాహాత్మ్యం (దుర్గా కవచం)

శ్రీరస్తు

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

# బ్రహ్మాండ మోహనాఖ్యం (దుర్గా కవచం)

## - భావార్థముతో -

## నారద ఉవాచ:

01. భగవాన్ సర్వధర్మజ్ఞ సర్వజ్ఞానవిశారద।
బ్రహ్మాండమోహనం నామ ప్రకృతే కవచం వద॥

నారద మహర్షి ఉవాచ:

సర్వ ధర్మములు తెలిసి, సకల జ్ఞానము కలిగిన నారాయణా, ఈ సమస్త ప్రకృతిని మోహింపచేయగల కవచమును నాకు ఉపదేశించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - --- - - -

## నారాయణ ఉవాచ:

02. శృణు వక్ష్యామి హే వత్స కవచం చ సుదుర్లభం।
శ్రీకృష్ణేనైవ కథితం కృపయా బ్రహ్మణే పురా॥

నారాయణ ఉవాచ:

నారదా, పూర్వం బ్రహ్మదేవుడు శ్రీకృష్ణునకు వివరించిన దుర్లభమైన కవచాన్ని నీకు తెలియచేస్తాను. ఆలకించు.

- - - --- - - -

03. బ్రహ్మణా కథితం పూర్వం ధర్మాయ జాహ్నవీతటే।
ధర్మేణ దత్తం మహ్యం చ కృపయా పుష్కరే పురా॥

పూర్వము గంగా నదీ తీరమున, బ్రహ్మదేవుడు ఈ కవచమును ధర్మ సంస్థాపనార్థమై ధర్మ దేవతకు ఇచ్చాడు.

- - - --- - - -

04. త్రిపురారిశ్చ యద్ధృత్వా జఘాన త్రిపురం పురా।
మమోచ బ్రహ్మ యద్ధృత్వా మధుకైటభయోర్భయాత్॥

ఈ మంత్ర కవచమును ఈశ్వరుడు త్రిపురములను ధ్వంసము చేసేటప్పుడు, నేను మధుకైటభ రాక్షసులను సంహరించేటపుడు ధరించాము.

- - - --- - - -

05. సంజహార రక్తబీజం యద్ధృత్వా భద్రకాలికా।
యద్ధృత్వా హి మహేంద్రశ్చ సంప్రాప కమలాలయాం॥

జగన్మాత భద్రకాళి ఈ మంత్ర కవచాన్ని రక్తబీజుని సంహరించే సమయంలోనూ, దేవేంద్రుడు పద్మాలయమయిన ఇంద్రపురిని పొందడానికి అవధరించారు.

- - - --- - - -

06. యద్ధృత్వా చ మహాయోద్ధా బాణః శత్రుభయంకరః।
యద్ధృత్వా శివతుల్యశ్చ దుర్వాసా జ్ఞానినాం వరః॥

మహాయోధుడైన బాణాసురుడు శత్రువులను నిర్జించడానికి, సాక్షాత్ శివ స్వరూపుడైన దూర్వాసుడు, ఇంకా అనేకమంది మునులు, జ్ఞానులు ఈ మంత్ర కవచాన్ని ధరించారు.

- - - --- - - -

07. ఓం దుర్గేతి చతుర్థ్యంతః స్వాహాంతో మే శిరోవతు।
మంత్రః షడక్షరో యం చ భక్తానాం కల్పపాదపః॥

ఓం దుర్గేతి అనే నాలుగు అక్షరములు ఈ కవచమునకు శిరసు గానూ, ఓం దుర్గాయ నమః అనే ఆరు అక్షరములు మూలముగాను అమరి ఉన్నాయి.

- - - --- - - -

08. విచారో నాస్తి వేదేచ గ్రహణేస్య మనోర్మునే।
మంత్రగ్రహణ మాత్రేణ విష్ణుతుల్యో భవేన్నరః॥

వేరు ఆలోచనలు లేకుండా, ఈ మంత్ర కవచమును స్మరించిన మాత్రముననే, మహర్షులు అన్ని వేదములను ఏక సంధాగ్రాహులుగా గ్రహించి మానవులలో విష్ణు స్వరూపంగా నిలిచారు.

- - - --- - - -

09. మమవక్త్రం సదా పాతు ఓం దుర్గాయై నమోన్తకః।
ఓం దుర్గే ఇతి కంఠం తు మంత్రః పాతు సదా మమ॥

" ఓం దుర్గాయ నమః " నామ స్మరణ నా ముఖమును, " ఓం దుర్గే రక్ష " అను స్మరణము నా కంఠభాగమును ఎల్లప్పుడు రక్షించుగాక.

- - - --- - - -

10. ఓం హ్రీం శ్రీమితి మంత్రో యం స్కంధం పాతు నిరంతరం।
హ్రీం శ్రీం క్లీమితి పృష్ఠంచ పాతు మే సర్వతః సదా॥

" ఓం హ్రీం శ్రీం " అను స్మరణ నా భుజములను, " హ్రీం శ్రీ క్లీమ్ " అను స్మరణ నా శారీరక పృష్ఠ (వెనుక) భాగమును రక్షించుగాక.

- - - --- - - -

11. హ్రీం మే వక్షస్థలే పాతు హం సం శ్రీమితి సంతతం।
ఐం శ్రీం హ్రీం పాతు సర్వాంగం స్వప్నే జాగరణే సదా॥

" హ్రీం " అక్షర నామస్మరణ నా వక్ష స్థలమును, " శ్రీం " అక్షర నామస్మరణ నా రెండు చేతులను, " ఐం శ్రీం హ్రీం " నామస్మరణ నిద్ర, మెలకువ స్థితులలో ఎల్లప్పుడూ నా శరీర మంతటినీ రక్షించుగాక.

- - - --- - - -


కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

12. ప్రాచ్యాం మాం పాతు ప్రకృతిః పాతు వహ్నౌ చ చండికా।
దక్షిణే భద్రకాళీ చ నైఋత్యాం చ మహేశ్వరీ॥

తూర్పు దిక్కున ప్రకృతి మాత, ఆగ్నేయ దిక్కున చండికా మాత, దక్షిణ దిక్కున భద్రకాళి, నైఋతి దిక్కున మాహేశ్వరి దేవి నన్ను రక్షించుగాక.

- - - --- - - -

13. వారుణ్యాం పాతు వారాహీ వాయవ్యాం సర్వ మంగళా।
ఉత్తరే వైష్ణవీ పాతు తథైశాన్యాం శివప్రియా॥

పశ్చిమ దిక్కున వారాహీ మాత, వాయవ్య దిక్కున సర్వమంగళ, ఉత్తర దిక్కున వైష్ణవి, ఈశాన్య దిక్కున శివప్రియ నన్ను రక్షించుగాక.

- - - --- - - -

14. జలే స్థలే చాంతరిక్షే పాతు మాం జగదంబికా।
ఇతి తే కథితం వత్స కవచం చ సుదుర్లభం॥

భూమిపైన, ఆకాశములోను, జలములలో జగదీశ్వరి యొక్క రక్షణ కవచం అతి దుర్లభమైనది.

15. యస్మై కస్మై న దాతవ్యం ప్రవక్తవ్యం న కస్యచిత్।
గురుమభ్యర్చ్య విధివద్వస్త్రాలంకారచందనైః॥

గురువు దగ్గరనుండి కానీ, గురు రూపమైన దక్షిణామూర్తి వద్దనుండి కాని, ఈ కవచాన్ని గ్రహించి, జగన్మాతకు వస్త్రము, చందనమును ధరింపచేయాలి.

- - - --- - - -

16. కవచం ధారయేద్యస్తు సోపి విష్ణుర్న సంశయః।
స్నానే చ సర్వతీర్థానాం పృథివ్యాశ్చ ప్రదక్షిణే॥

ఈ కవచమును ధరించిన వారు విష్ణుస్వరూపులుగా, అన్ని పవిత్ర తీర్థములలోనూ స్నానమాచరించిన, సమస్త భూమండలమునకు ప్రదక్షిణ చేసిన ఫలితాన్ని పొందుతారు.

- - - --- - - -

17. యత్ఫలం లభతే లోకస్తదేతద్ధారణే మునే।
పంచలక్షజపేనైవ సిద్ధమేతద్భవేద్ధ్రువం॥

ఈ స్తోత్రమును జీవితకాలములో అయిదు లక్షలసార్లు పఠించి నట్లయితే, వారు సిద్ధులుగా మారుతారు.

- - - --- - - -

18. లోకేచ సిద్ధకవచో నావసీదతి సంకటే।
న తస్య మృత్యుర్భవతి జలే వహ్నౌ విషేజ్వరే॥

ఈ కవచ స్తోత్రమును సిద్ధింప జేసుకున్న వారికి దుఃఖముగాని, జలము వలన గాని, అగ్ని వలన గాని, విషము వలన గాని మృత్యువు దరిచేరదు.

- - - --- - - -

19. జీవన్ముక్తో భవేత్సోపి సర్వసిద్ధీశ్వరీశ్వరి।
యది స్యాత్సిద్ధకవచో విష్ణుతుల్యో భవేద్ధ్రువం॥

ఈ స్తోత్రమును సాధించిన వారు విష్ణుస్వరూపులై, సకల సిద్ధులను, అతీంద్రియ శక్తులను, ముక్తిని పొందగలుగుతారు.

- - - --- - - -

– – ఇతి శ్రీ బ్రహ్మ వైవర్తే పురాణే ప్రకృతి ఖండాంతర్గత
“ దుర్గా కవచం ” సంపూర్ణమ్ – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)